Reg. No. M. 3152.

12-1-51 శుక్రవారం

ESTD. 1930

# జమీన్ రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటి 23 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 2 |
| --- | --- | --- |

నెల్లూరు పత్రికా రచయితలతో మద్రాస్ గవర్నర్, ఆర్థిక మంత్రి గోపాలరెడ్డి గారలు



కూర్చున్నవారు, ఎడమనుండి కుడికి — నెల్లూరు శ్రీరామమూర్తి (జమీన్ రైతు); మన్నేపల్లి హనుమంతరావు (సుబోధిని); పి. యస్. ఆర్. ఆంజనేయులు (పీపుల్స్ వాయిస్); గవర్నర్ భావనగర్ మహారాజా; గోపాలరెడ్డి; జి. కె. రావ్ గుప్త (నవయుగం); చుండి విశ్వనాథం ("హిందూ" విలేకరి); కొట్రా ఆదిశేషయ్య (పి. టి. ఐ. విలేకరి); నిల్చున్నవారు:— అమంచర్ల శేషగిరిరావు; యింద్రగంటి సుబ్రహ్మణ్యం; మోచర్ల రామమూర్తి (ఇండియన్ రిపబ్లిక్ విలేకరి); జగ్గాజి సుబ్బరాయగుప్త; పి. సుబ్బరావు; కె. సుబ్రహ్మణ్యం (మెయిల్ విలేఖరి); అంజని (దీపక్); పాటూరు సుబ్బరామయ్య (సింహపురి).

# నెల్లూరుజిల్లాలో మద్రాసు గవర్నరు పర్యటన



కస్తూరిదేవి విద్యాలయం...

* * *

హరిజన హాస్టలునుండి గవర్నర్ బృందం ఠక్కర్ బాపా యాదాద్రి హాస్టలుకు విచ్చేసిరి. హాస్టలు మేనేజరును శ్రీ దర్శి గురుస్వామిశెట్టి గారు గవర్నరుకు స్వాగతమిచ్చిరి. కలెక్టరుగారు గురుస్వామిశెట్టిగారిని గవర్నరుకు పరిచయం జేసిరి. తర్వాత మెడికల్ కాలేజి విద్యార్థి లక్ష్మీనారాయణ, లా విద్యార్థి రామమూర్తిగార్లుకూడా పరిచయము చేయబడిరి. హాస్టలు రిపోర్టు చదువబడింది. హాస్టలు భవనాన్ని పరిశీలించి, గురుస్వామిశ్రేష్ఠి గారి ఔదార్యానికి అభినందించిరి.

* * *

తర్వాత పెన్నకు ఉత్తరాన బుచ్చిరెడ్డిపాళెం వరకు వేయబడిన క్రొత్తసిమెంటురోడ్డుకు గవర్నర్ గారు ప్రారంభోత్సవం చేశారు. అనకట్టరోడ్డు, కోవూరుకువెళ్ళేరోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం క్రొత్త సిమెంటురోడ్డు—ఈ మూడు కలిసే కూడలివద్ద వలయాకారంగా రమణీయాకృతిని తీర్చిదిద్దారు. దానిమధ్య ఒక శిలాఫలకం—దానిపై, గవర్నరు కె. నంబియారు ప్రభుత్వ రస్తాల పథకాలను గూర్చిన నివేదికను చదివారు. ఈ క్రొత్త సిమెంటు రోడ్డు 6 లక్షల రూ.ల వ్యయంతో 69 ఫర్లాంగుల పొడుగున నెల్లూరు-బొంబాయిరోడ్డు ప్రారంభ భాగంలో వేయబడింది. గవర్నర్ సమాధానమిస్తూ, రస్తాసౌకర్యములు ఆహారసరఫరా, వైద్యసహాయం, విద్యావ్యాప్తివంటి ముఖ్యసమస్యలకు ఉపయోగకరములనీ, ఇందునిమిత్తం ప్రభుత్వం 20 ఏండ్లలోగా పూర్తిచేయునట్లు 75 కోట్ల రూపాయల వ్యయంతో పథకాలను నిర్ణయించి వున్నదని తెలిపారు. సిమెంటురోడ్డుకు ప్రారంభోత్సవంజరిపి గవర్నర్ ఆ మార్గముననే కలిగిరి రిజర్వాయర్ కు చేరుకున్నారు.

* * *

ప్రకృతి సోయగముతో కన్నులు పులకించే ఆ మనోహర ప్రదేశంలోని రిజర్వాయర్ ను తిలకించి గవర్నరు సభకు వచ్చారు. పి. డబ్లియు. డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి. వి. యస్. నరసింహారావు రిజర్వాయర్ యొక్క విశేషాలను



అనాథశిశు శరణాలయంలో

శ్రీ రేబాల పట్టాభిరామరెడ్డి ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన: గవర్నర్ దంపతులతో సుంకు వెంగల్రాయశెట్టి, రేబాల లక్ష్మీనరసారెడ్డిగారలు కలరు.

# సంక్రాంతి శుభ సమయమున

మీ అలంకారాభిలాషులు
రాయవరపు శంకరయ్య అండ్ సన్సు వారివద్ద
మిమ్ములను శోభాయమానముగా అలంకరించు
అనేకరకముల బట్టలు వచ్చియున్నవి.
పండుగకు మాత్రము ప్రత్యేకధరలు

== త్వరపడండి ==

★

## చీరెలు రకాలు

బెంగుళూరు, బెంగాలు, కొళ్లెగాల్,
కాంచీపురం

*

బాంబే ప్రింటెడ్ చీరెలు - కోయంబుత్తూరు చీరెలు - బాంబే ఏరోగ్రాప్ చీరెలు - నినాన్ అటాచింగ్ చీరెలు - జార్జెటు చీరెలు - టిష్యూ చీరెలు _ కాశ్మీర్ చీరెలు - స్పన్ చీరెలు

*

## జాకెట్టు రకాలు

రాలీకలర్డు ప్లెయిన్‌వాయిల్స్ - పైన్ సూపర్ రాణీ వాయిల్స్ రంగూన్ కలరు వాయిల్స్ విత్‌కలర్ ఫ్లవర్సు - రంగూన్ వైట్ బార్డరు _ రంగూన్ వైట్ విత్‌కలరు ఫ్లవర్సు _ రిక్ మల్ జపాన్ వైట్ పాపులేన్ - ప్రింటెడ్ ఆర్గండీ - రాలి లాన్ - రంగూన్ చిక్కన్ _ రుబియ వాయిల్ _ పారిస్ క్రేప్ - నినాన్‌సిల్కు - నినాన్ మైకాప్రింటు - ఆర్గండీ యెంబ్రాయిడరు - చిక్కీ వాయిల్. రంగూన్ వాయిల్ - లాన్ ప్రింట్సు _ లినన్ ప్రింటు

*

## షర్టింగ్సు

టాప్రిక్ బుల్ లినన్ షర్టింగు - రాలీషర్టింగు : గీరలు, ప్లెయిన్ టూటాల్ స్ట్రెయిప్డుషర్టింగు - కాటీస్కిన్ - ట్వీడ్ - కాటన్

*

ఇంకా ఎన్నో చెప్పలేనన్ని రకాలు.
చూస్తే కండ్లు భ్రమిస్తవి.
అందరికీ అందుబాటులో వున్నవి

*

రాయవరపు శంకరయ్య & సన్స్
స్వదేశీ స్టోర్సు
ట్రంకురోడ్డు :: నెల్లూరు


# లోకాభిరామాయణం

— చుండి జగన్నాథం —

లియాకత్ అలీ లండన్ వెళ్ళకలేవనే అభిప్రాయానికి పాకిస్తాన్ జనవాక్యం మొగ్గుతున్నదట. అనగా, అట్లీ పిలుపువిని, పాక్ ప్రధాని మూడు వంతులు సీమకు పోతున్నాడన్నమాటే. అందువల్ల, ఇంతవరకు ఆయనపడిన ప్రయాస వృధా అని భావించడం పొరపాటు.

యూనో (ప్రపంచసమితి) ప్రాంగణంలో జఫరుల్లాఖాన్ తంత్రం సాగకపోతే, ఏం చేస్తారయ్యా?- అని దేశంలో కొందరు అడిగినప్రశ్నకు ఇటాలిన 'కామన్వెల్తు ప్రధానుల లండన్ సభలో కాశ్మీర్ విషయం తెస్తేగాని, నేనక్కడికి వెళ్లనంటాను' అని లియాకత్ అలీ ప్రకటించెను. ఆవైఖరిని సమర్థించుటకే నిమిత్తం, ఆయన ఇంతవరకు ఆడినవాటకం చాలునని బహుశా పాక్ ప్రజాభిప్రాయం కావచ్చును.

తెగినదాకా లాగడం ఎన్నటికీ మంచిది కాదు.

★

ఏకోహి దోషో గుణ సన్నిపాతే.—అన్నట్లు మన కర్ణిష్ఠుడైన ప్రధానమాత్యునికి కలిగినటువంటి వాచాలత్వం కొంపదీస్తున్నది. లండనుకు వెళ్ళేత్రోవలో కెయిరోలో విమానం ఆగుతుండగనక, నెహ్రూ అక్కడ ఆ కానేపూ ప్రయాణపుబడలిక తీర్చుకోవడం మంచిదిగాని, ఈజిప్టు అంతరంగిక వ్యవహారాలపై వ్యాఖ్యానంచేయడం తగనిపని.

'నెహ్రూజీ, ప్రపంచవిఖ్యాతిగల తమ అభిప్రాయం ఏమిటీ విషయంలో? సూయజ్ కాల్వ ప్రాంతంలో బ్రిటిష్ సేనలు వుండేవిషయమై ఈజిప్టు - ఆంగ్లేశాలకు నడిచే జగడంలో, తమ వైఖరిని సెలవియ్యరా?' అని పత్రికా ప్రతినిధి అడిగితేపో, 'నా విఖ్యాతిమాటే, నీ ప్రశ్న నీకో' నంటే ఒకమాటలో పోయేదా?

ఈజిప్టుకూ మనకూ ఇంతవరకూవుండిన సంబంధమెట్టిదో గమనించక, ప్రకటనలుచేయడగునా? 'సాధారణంగా విదేశీసేవలు ఎక్కడా వుండడం నాకు ఇష్టంలేదు. అయితే సంరక్షణకు అవసరమైతే, అది వేరే విషయం' అని నెహ్రూజీ పల్కిన వాక్యావళిలో మొదటివాక్యం సాకీగానే వుంది. రెండవదానితో పేచీవచ్చింది.

వెంటనే ఈజిప్టు బయలుకు బదులు వర్ధన చేసింది. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ పొందే ఆందోళనతో ఈజిప్టుకు సానుభూతిగలదు - అని ఆదేశ ప్రభుత్వపు ప్రతినిధిపల్కెను.

లోగడ ఇజ్రయిల్ - ఈజిప్టు వ్యవహారాలలో మన ప్రతినిధి కలుగజేసుకొన్నమీదట, కొంత రగడ జరిగి, సర్దుకోవటమైనది.

ఈ పర్యాయం స్వయంగా ప్రధానమంత్రియే కల్పించుకోవడం సంభవించింది.

విదేశాంగ వ్యవహారములందు పలుమారు మౌనమే భూషణము. దేశీయ వ్యవహారములలో నోటివట్టం అనేక పర్యాయములు కలిసివస్తుంది.

★

ఓం శాంతి శ్శాంతి అనుకుంటూ నెహ్రూ విమానమెక్కెను. లండన్ చేరి చేరకముందే, ఆ మంత్రమును జపించెను. సభ ప్రారంభం కాగానే శాంతి నినాదమును పల్కెను.

ఇదివరకు తాను చెప్పిన నీతిమార్గములను నెహ్రూ తిరిగి బోధించెను. చైనాతో జగడం వద్దు- సోవియట్ రష్యాను గాపున, అతిస్నేహంగా చైనా వున్నదిగనక, అది రష్యా తోలుబొమ్మ అని భావించరాదు - కొరియాలో యుద్ధాన్ని అక్కడే అంతమొందించవలెను - శాంతి మార్గాలను చిత్తశుద్ధితో వెదకవలెను. ఈ సుమతిశతకం సభవారికి అనేకులకు కర్ణపేయంగా వుండదని వినికిడి. పర్యవసానం గమనించదగినది.

★

మరా:- ఇప్పుడేఅందిన పత్రికా వృత్తాంతం ప్రకారం, సతీసమేతంగా లియాకత్ అలీ లండన్ వెళ్లెను. ప్రయివేట్‌గా, అనగా సభలో కార్యక్రమంగా కాకుండా, కాశ్మీర్ సమస్యను ముచ్చటిస్తారు. అందులోనూ, అన్ని దేశాల ప్రధానులు వుండరట.

ఈ విషయమై 'మాంచెస్టర్ గార్డియన్' ఇలా విమర్శించింది: ''కామన్వెల్తులో డీకొను—అనే వివాదం పాకిస్తాన్‌లో సాధారణమైపోతున్నది. లియాకత్ అలీ కల్పించిన వ్యూహంలో తానేపడి బందీయై వుండవలసినస్థితి పాక్ ప్రధానికి కలిగింది.'

★

కొరియాలో అగ్గి చల్లారడానికి కొత్తపథకం ఒకటి సూచితమైనది. దానిని మనరావ్ తనవెంట తీసుకవచ్చి, నెహ్రూతో మాట్లాడిపోగలడు. దానిలోని ముఖ్యాంశములు:

1. వెంటనే యుద్ధం ఆపుదల. 2. స్వతంత్ర కొరియా స్థాపన. 3. చైనాతో కలిపి, కొరియా పక్కనదేశాలు ఒక కమిటీయేర్పడి, ప్రపంచ సమితి ఆదర్శములను అనుసరించి, కొరియా సమస్యను పరిష్కరించడం.

ఎన్ని పరిష్కారాలు ఎవరుసూచించినా, అమెరికా తన మొండితనంవీడి, ప్రపంచసమితిలో చైనాకు స్థానమును ఏర్పాటుచేయిస్తే, చైనాతో మధ్యవర్తులు మాట్లాడే అవకాశం వుంటుంది.

★

బరోడా మహారాజుకు సీతసైత్యం చేసినప్పటినుంచి, బుద్ధి ఎగపాం-దిగపాంగానే వుంటున్నది. తన రాజ్యపు శాసనాన్ని తానే ధిక్కరించి, ద్వితీయ వివాహంచేసుకున్నాడు. లెక్కలేకుండా ద్రవ్యం ఖర్చుపెట్టి, మజాచేసి ఖజానాకు కొల్లపడి, ప్రజలను రొమ్ముపై పెట్టి ప్రజాప్రతినిధి సభచేత విశ్వాసరాహిత్యంపొంది, పదవీభ్రష్టుడై, సంస్థానం బొంబాయిరాష్ట్రంలో కలియడంచూస్తూ వున్నాడు.

కాని, బొంబాయిలోకలిసి తన ప్రజ సుఖించలేదని దిగులుబడి తిరిగి తనకు అధిపత్యం కావాలనీ, అసలు తన సమ్మతిద్వారా సంస్థానాన్ని బొంబాయిలో కల్పలేదని మాజీమహారాజావారైన శ్రీవారు కోరుతున్నారు. అందుకు సమాధానంగా ఢిల్లీ సర్కారువారు శ్రీవారికి ఒక శ్రీముఖం అందించారు. దాని తాత్పర్యం— నోరుముయ్

అసలిది కీర్తిశేషుడైన సర్దార్ పటేల్ తప్పు కాదు. ఒక్కొక్క మహారాజాను ఆయా సంస్థాన ప్రజకు అప్పగించివుంటే, 'ఊపిరివుంటే ఉప్పు అమ్ముకుంటాం' అని పలాయనమంత్రం పఠించేవారిని కనికరించి, తేరగా ఒక విధమైన అల్లరి లేకుండా పోవడమే మంచిది ఈ సమయంలో అని ఎంచి, ఆ పుణ్యాత్ముడు సర్దారీ మడుగు రాజులపైకి ఫాలనేత్రమును విప్పలేదు.

ఈ మర్మం తెలిసిన రాజులు, రాజప్రముఖులు, ఉపరాజప్రముఖులు, తలతిరుగు వాలం గొర్లబుద్ధి నేర్చుకుంటూ, ఇండియాప్రభుత్వాన్ని పూజించుకుంటూవున్నారు. బరోడా శ్రీవారికి - బహుశా మరికొందరికీ—ఇప్పటికీ - జ్ఞానోదయం కాలేదు.

---

# ఒంగోలులో రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు మహాసభలు

—o—

## శ్రీమతి అమ్మన్నరాజాగారి అధ్యక్షత:

## శ్రీ శ్రీపాదవారికి సన్మానం

రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు 18 వ వార్షిక మహాసభ గత నెల 31, జనవరి 1 తేదులందు ఒంగోలులో మద్రాసు శాసనసభ డిప్యూటీ స్పీకరు శ్రీ పోడగం అమ్మన్నరాజా గారి అధ్యక్షతన దిగ్విజయముగా జరిగింది. వివిధ మండలములనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు, ఒంగోలు మునిసిపల్ ఛెర్మన్, శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు ఆహ్వానితులకు స్వాగత మొసగిరి. శ్రీ ఓరుగంటి వెంకట సుబ్రహ్మణ్యంగారు ఎం. ఏ. గారు మహాసభను ప్రారంభించిరి.

అధ్యక్షులు శ్రీమతి అమ్మన్నరాజాగారు తన్నాహ్వానించినందులకు కృతజ్ఞత తెల్పుతూ పండితోపాధ్యాయులగూర్చి యీ క్రిందివిధంగా ఉపన్యసించిరి.

“జీవన ప్రమాణములతోటు ఉపాధ్యాయుల వేతనములు పెరుగకపోవుటచేతను ఉపాధ్యాయుడు సంఘమున తాను పూర్వము అధిష్టించిన ఉన్నత గౌరవస్థానమును కోల్పోవుటచేతను దేశాభ్యుదయములోను, సంఘ నిర్మాణమునందును ఉపాధ్యాయుడెట్టి కీలకస్థానమును వహించునో ప్రజలు గుర్తింపలేక పోవుచున్నారు. ప్రజ్ఞాసామర్థ్యములు రానురాను ఉపాధ్యాయవృత్తి నాకర్షింపబడుటలేదు, కొన్ని దేశములలో ఉపాధ్యాయ వృత్తికి తగినంతమంది అర్హులు దొరకని స్థితికూడ యేర్పడుచున్నది. మనదేశమున నింకను అట్టిస్థితి రాకపోవుటకు తగినన్ని పాఠశాలలు లేక పోవుటయే కారణము: విద్యాభివృద్ధి మనము కోరినంత సాధింపబడు పరిస్థితు లేర్పడినప్పుడట్టి సమస్యను మనముకూడ నెదుర్కొనవలసి యుండును.

“పూర్వ పరిషత్తులలో గావింపబడిన తీర్మానములనుబట్టి మీకోరికలను కొంతవరకు నేనర్థము చేసికొనగలిగితిని. దేశభాషలలో విశ్వకళా పరిషత్ పట్టభద్రులై యస్. యస్. ఎల్. సి. పరీక్షలలో తేర్గాని ఉపాధ్యాయుల శిక్షణపొందిన ప్రాచ్య భాషాధ్యాయులు తక్కిన పండితుల కంటె ఎక్కువ వేతనమును, ఉన్నతమైన అధిక గౌరవమును పొందుట అసమంజసమను భావ మొకటి ప్రస్ఫుటముగ గోచరించుచున్నది: ఈ తారతమ్యము నాడు పాశ్చాత్య భావను నేర్చుకొన్నవారు గనుక కల్పింపబడినదను అభిప్రాయముకూడ కాన్పించుచున్నది. కాని ఈ సందర్భమున నా భావములను కొన్ని స్పష్టపరచదలచితిని.

“ప్రాచ్యభాషాపాండిత్యమును, తొల్లిటిపండితులు సాగించిన అనన్యసామాన్యమగు శేముషిని గౌరవించుటలో నేనెవరికి తీసిపోను. కాని ఆ పాండిత్యము ఈనాటి పాఠశాలలలో సంపాదించబడిదికాదు. అది అనన్యచింతతో శాస్త్రాభ్యాసమునకు తన జీవితము నంకితముచేసి గురువుతో నివసించుచు శిష్యుడు సంపాదించిన విజ్ఞానము. ఆ శిష్యుని పాండిత్యమునకు పరీక్షలు కొలతబద్దలు కావు. శిష్యుని సామర్థ్యమును సంపూర్ణముగా, ప్రత్యక్షముగా నెరిగిన గురువుగారి సంతృప్తియే శిష్యుడు తానభ్యసించిన శాస్త్రమున నుత్తీర్ణుడై నాడనుటకును గీటురాయి. ఈ విధానమెంతకొనియాడదగినదైనను నేటి పరిస్థితులలో సంపూర్ణముగా ననుసరించుటకు సాధ్యముకానిది. ఈనాడు పరీక్షలు విద్యార్థి విజ్ఞానమునకు సరియైన ప్రమాణములైనను కాకపోయినను మనకనివార్యములు. కావున ఒకని అర్హతానర్హతలు అతడుత్తీర్ణుడైన పరీక్షలనుబట్టి సామాన్యముగా నిర్ణయింపకతప్పదు.

“మీరు చెప్పుచున్నట్లు రెండువర్గముల పండితోపాధ్యాయులును పాఠశాలలలో విద్యార్థులకు గరపు విద్య యొకటియే యనుట సత్యము. అయినను యస్. యస్. ఎల్. సి. పరీక్షలందుగాని, ఉత్తీర్ణులైన వానికి నేటి విషయములు అనగా చరిత్ర భూగోళము, ప్రకృతి శాస్త్రము మున్నగు నేటి శాస్త్రములనుగూర్చిన విజ్ఞానముకూడ కొంత అలవడును. ఒక సమగ్రదృష్టి సమన్వయ శక్తి వారికి కలుగును. కావుననే పండితులలో నిట్టి వర్గీకరణము ప్రభుత్వము చేసినదని నేనూహించుచున్నాను. ప్రభుత్వము వారి యీ అభిప్రాయము పాశ్చాత్య భాషా వ్యామోహమువలన నేర్పడినది కాదు. పాఠశాలలలోను, కళాశాలలలోను ఒక భాషయేగాక అనేక విషయములు తెలిసికొనుట కవకాశముండును. కనుకనే ఈ అర్హతలు అంతరకు అవసరమని ప్రభుత్వమభిప్రాయపడి యుండవచ్చును. ఇక కొంత కాలమువరకు సావకాశమును బట్టి పాఠశాలలలోను, కళాశాలలలోను ఆంగ్ల భాషకు ప్రాముఖ్యము పూర్తిగా సన్నగిల్లవచ్చు. ఆంగ్లభాష సన్నగిల్లినంతమాత్రమున అట్టి విద్యాలయములలో విద్య నభ్యసించుటవలన కలుగు విశిష్టత సన్నగిల్లదు.

“నేని సంగతులన్నియు చెప్పుటనుబట్టి కేవల పండితోపాధ్యాయులు ఉపాధ్యాయపదవిని సక్రమముగా నిర్వర్తింపలేకున్నారని సూచించుట కాదు. వారు సర్వవిధముల విద్యార్థులను తాము బోధించు భాషలలోని విశారదులను చేయుచున్నారను నా విశ్వాసములో నెట్టిలోపమునులేదు. కావున ఇదివరకే ఉద్యోగములలోనుండిన కేవల పండితోపాధ్యాయులకు డిగ్రీలుపొందిలేక యస్. యస్. ఎల్. సి. పరీక్షలలో నుత్తీర్ణులై ఉపాధ్యాయుల శిక్షణపొందిన వారితోపాటు గౌరవ ప్రతిపత్తులు కలుగవలెనని చెప్పుటకు నేను సందేహింపను. అయితే ఒక నూతన విధానమునుగూర్చి ఆలోచించునప్పుడు సర్వతోముఖముగ వ్యక్తులను గాక ఆశయములను, సంస్థలను దృష్టిలోనుంచుకొని ప్రణాళికలను రచించవలసియుండును. అంతేగాని ప్రాచ్య భాషాపండితుల కర్హమగు నున్నత స్థానము నీయరాదని నెవరనరు. ఈ ప్రణాళిక పుట్టుటకుముందు పండితోపాధ్యాయులుగా స్థిరపడిన అందరికి నూతన ప్రణాళికలోని విశేషములు పాటింపని సమాన గౌరవ ప్రతిపత్తి సమకూర్చుట ఉచితము అను మీ అభిప్రాయముతో నే నేకీభవించు చున్నాను. మన ప్రభుత్వము పండిత కవులను ఆస్థాన కవులుగాకూడా నియమించి వారికట్టి అగ్రస్థాన మిచ్చుచున్నదియు మీరు గమనించుచునేయున్నారు. కావున మీ కోరికలయందుకూడా విముఖతచూపరని నా అభిప్రాయము.

“స్థానికసంస్థలచే నడుపబడుచున్న విద్యాలయములలోని ఉపాధ్యాయుల వేతనములకు, వ్యక్తులచే నడుపబడుచున్న విద్యాలయములలోని ఉపాధ్యాయుల వేతనములు తక్కువకాదను మీ కోరిక సమంజసమైనదే. అట్టి వ్యత్యాసములు ప్రభుత్వము తొలగింపవలెనను మీ కోరికను నేను పూర్తిగా బలపరచుచున్నాను.

“ఇట్లు మీ సౌఖ్యముకొరకు, అభివృద్ధికొరకు సంఘముగాకూడి ప్రయత్నించుచుండుట న్యాయమే. తత్ ఫలితమెట్లున్నను పూజ్యతమమైన మీ గురుస్థానమున కర్హమగురీతి మీ విధులను సంపూర్ణముగా నిర్వహించుచు దేశమును నూతన విజ్ఞాన వికాసములతో పెంపొందింపచేయగలరని ఆశించుచున్నాను.” అని ముగించిరి.

1 తేది మధ్యాహ్నము ప్రభుత్వాస్థాన కవు

—తరువాయి 9 వ పేజీలో





శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు

---

వీటా ★ అశోక
స్త్రీల పాలిటి వరప్రసాదిని
శ్వేత రక్తప్రదరము—బుగుతూలలు—బుతుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట
బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—
వెల సీసా రు 2—8—0 లు
సి ఆర్. గోపాల్ బ్రదర్సు — ట్రంకురోడ్డు — నెల్లూరు.

---

పాత్రుని గారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్సు,
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.
తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్ళవీధి - తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —

---

కామినియా నూనె (రిజిష్టర్డు)
శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె
వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల పెంపొందును గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనస్సునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.



ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసులు ఆనందము నొందుదు.
సువాసన కొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని చొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు పక్కలకెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.
స్వచ్ఛమైన, అత్యుత్తమమైన సబ్బులు.
AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY


# ఊసుపోక...

"ఊసుపోనియ్యరా
నల్లగుండెల్లోకి
అసుపోనియ్యరా
తెల్లకండెల్లోకి".

గౌతమీతీరాన, గౌతమీ సత్యాగ్రహ శిబిర ప్రాంగణంలో. స్వాతంత్ర్య సమర తరంగితమై పొంగులిగిసిన వాతావరణంలో ఒక గోపాలుడు గోవులను మళ్లిస్తూ, ఆలపించాడు— సుమారు ఇరవై ఏళ్ళు దొర్లిపోయాయి.

'అసులోపడ్డకండె' అటూ ఇటూ తిరుగుతుంది; కాదు, కదం తొక్కుతుంది. శద్దరు సమస్యపైకొన దంతో మనవారి 'అసు' అనాడు ఇంగ్లీషువాని గుండెల్లోచేరి కదం తొక్కింది.

నాటి స్వాతంత్ర్యసమరపు దినాలలో 'అసు-కండె' ఎంతపనిచేశాయో, 'ఊసు-గుండె' కూడా అంత పని చేశాయి.

'ఊసు' అంటే మాట. 'నల్లగుండెలు' అంటే చాలామంది నల్లటిగుండెలని అర్థం చెబుతూ వుంటారు. కాని, వేరొక భావార్థం ప్రకారం ఇంకొక వ్యుత్పత్తికూడావుంది. 'నల్ల' అంటే రక్తం అని అర్థం. 'నల్లగుండె' అంటే రక్తంతో నిండినగుండె. అనగా, గుండెలోని రక్తంలోకిరా ధని...తత్వార్థం!

దీనినిబట్టి రక్తగుండెలోకి మాటను దూసుకు పోనియ్యమని — ఈపై గీతంలో భావపరిబోధం! మొత్తంమీద 'అసు-కండె' తరె 'ఊసు-గుండె' కూడా కలగలపుతిరిగి, ఇంగ్లీషువానిని బేజారెత్తిం చాలని ఆగీతా కారుని భావం ఐవుంటుంది!

* * *

'ఊసుపోక' అంటే, నిజానికి, 'ఏమీతోచక' అని అర్థంచెప్పుకుంటూవుంటాం. ఏమాటా పెగల కుండా వుండడమో, ఏపనీ చెయ్యడానికి పాలుపోకుండానో వున్న ఒకవిధమైన 'అచేతన' అవస్థనుగూర్చి చెప్పడానికి 'ఊసుపోక' అని అంటూ వుంటాం.

ఈ 'అవస్థ'ను ఇంకా కొంచెంలోతుగా తరిచి చూస్తే కొన్ని విభ్రాంతికరమైన మానసికావస్థలు కనపడకపోవు.

'ఏమీ ఊసుపోవటంలేదురా...'అన్నాడంటే అతనికి ఏదోఒకపని చెయ్యాలనేకాంక్ష విపరీత మైన స్థాయిలోవుండి అలా చెయ్యడానికి ఏమీ పని కనపడటంలేదనేస్థితి అతనిలో ఏర్పడినదన్న మాట. దీనినిబట్టి అతను చెయ్యడానికి పనిలేదు గాని, చేయువలెననేఆసక్తి అపరిమితంగావున్నట్టు ద్యోతకమవుతుంది.

ఇంకా విపులంగా చెప్పుకోవాలంటే, పని చేయవలెననే ఆకాంక్ష ఎంతతీవ్రంగావుంటే, మని షిలో అంత అచేతనత్వం, ఒకవిధమైన జడత్వం ఏర్పడుతుందని అంటారు. ఇట్టిఅవస్థనే ప్రఖ్యాత శారీరక, మనస్తత్వవేత్త ఫ్రాయిడ్ 'ఇనర్షియా' అన్నాడు—

చేసి చేయగలేని, చేయుంగపనిలేని
చేయు, చేయుగనోడిన చెయిదమనగ'

అంటూ ఓ భావకవి ఈమానసిక వైవిధ్యాన్ని గూర్చి పద్యంవ్రాసేపనిచేసి పూరుకున్నాడు—

అయితే ఫ్రాయిడ్ సిద్ధాంతంప్రకారం, ఈ 'ఇనర్షియా', అనగా ఒకవిధమైన 'తోచనితనం' మహాప్రమాదమైనదట! అది ఎంతప్రమాదమైనదో అంత మంచిదికూడానట!

ఆ అవస్థలోపడ్డ మనిషి చేసేపని ఓ పాడుపని కావచ్చు, లేక మరో మంచిపనికావచ్చు అవు తుంటూ వుంటుంది—అలాగా వ్యక్తులుచేసే పనులు చాల చిత్రంగాకూడా వుంటాయి. మంచికి, చెడుకు సంబంధించిన కొన్నిసందర్భాలు...

'గ్రావిటీ' సిద్ధాంతాన్ని కనిపెట్టిన న్యూటన్ మహాశయుడు ఏమీ తోచక, రేగిచెట్టు క్రింద పడుకొని, తోచీతోచని స్థితిలోపడి, బుర్రవేడె క్కించుకొంటున్న సమయంలో ఆ బుర్రమీద రేగికాయ రాలడంతో — అతనిబుర్ర తీవ్రంగా పనిచేసి, 'రేగికాయ చెట్టునుంచి అలా ఆకాశం లోకి ఎగిరిపోకుండా క్రిందకి రాలడం ఎందుకు?' అనే ఆలోచనను రేకెత్తి 'గ్రావిటీ' సిద్ధాంతాన్ని కనిపెట్టింది. ఇది అందరికి తెలిసిన విషయమే.

కానీ, తోచనిస్థితిలోపడిన రిచ్చర్డ్‌గ్రోయిన్ అనే ఒక అమెరికన్ రైతు పుత్రికం, పొలంలో కూచుని, ఎదురుగుండావున్న గడ్డిమేటికి నిప్పెట్టి దానిని ఆర్పడానికి కార్లు రేగలు విరగగొట్టుకుం న్నాడంటూ, ఆమధ్య 'లైఫ్' పత్రిక ఒక వృత్తాంతాన్ని ప్రకటించింది —

తోచీ, తోచనిస్థితి వైచిత్ర్యంటాలు ఇన్నన్ని గావు. "తోచీ తోచనమ్మ తోడికోడలి పుట్టిం టికి వెడితే, అదీ తోచనమ్మ ఆడబడుచు అత్తా రింటి కెళ్లిందట" అంటూ ఓసామెతను మనవారు చెబుతూ వుంటారు. దీనినిబట్టి 'ఊసు పోవటం లేదు' అని ఎవరైనా అంటే అతడేదో తెచ్చి పెడ్తాడని ఊహించుకో వచ్చు.

* * *

'ఊసుపోక' కు దరహాం మీద అందరూచెప్పే ఈ పైఅర్థాన్ని ఇలావుంచి, కొందరు నవకవులు చెప్పే అర్థాన్నికూడా పరిశీలిద్దాం.

ఊసుపోక — అంటే —'మాటలు ఎలాపోతే అలాగ, అని కొందరంటున్నారు. అంటే, 'మాటలువిసురు' అన్నమాట. గాలివిసురు, నీటివిసురు లాంటిది....!

ఈ అర్థాన్ని బట్టిచూచినా, "మాట" యొక్క విసురును వ్యక్తీకరించేదే అవుతోంది "ఊసుపోక".

బహుశః, గౌతమీ తీరాన గోపాలుడుపాడిన గీతాకారునిభావం ఈ "మాటవిసురు" ను అన్వ యించేదిగా వుండివుంటుంది...!

ఏది ఏమైనా, ఈమాట విసురును గురించి నేటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక వృత్తాలలో దొరికే మణులు మాణిక్యాలు కోకొల్లలన్నిటి వుంటూ వుంటాయి—

ఊసుపోక, వాటిపన్నిటిని సేకరించి, మన ఊసుపోనిద్దాం.

ఆ 'ఊసుపోక' లో ఊకదంపూ వుంటుంది! పోకదంపూవుంటుంది.

గింజలూ వుంటాయి; గుల్లలూ వుంటాయి.
తేట నీరూ వుంటుంది; బురదనీరూవుంటుంది.
రత్నాలూ వుంటాయి; రాళ్లూవుంటాయి.
రాజకీయాలూ వుంటాయి; రాచకీయాలూ
-వుంటాయి.

—ఊసుపోక ఊకదంపుడోవడమూ, ఊబుసు పోక, ఊకచేయబోవడమూను -

—ఊసుపోకను రాస్తే, ఊబుసుపోకను చదవండి, వారంవారం...!!

---


నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

# త్రిలోకసంచారం

'ఏకా'

## కామన్‌వెల్తు మేజువాణీ!

ప్రాణ సంవత్సర పరిగణనలో జనవరి మాసానికి ఎట్టిప్రాధాన్యత వున్నదో — రాజకీయాంగణంలో కూడా ఆ నెలకు అట్టిప్రాముఖ్యతే వున్నది—

తరాలుగా పాశ్చాత్య సామ్రాజ్య వాదంలో మ్రగ్గిన కొన్ని దేశాలు ఈ నెలలోనే స్వాతంత్ర్యాన్ని సంపాదించినవి - ముఖ్యంగా, ఆస్ట్రేలియా, బర్మా, ఇండియాలు ఈ నెలలోనే స్వతంత్ర ప్రతిపత్తిని సంస్థాపించుకొన్నవి.!

సరిగా యాభైసంవత్సరాలకు పూర్వం ఆస్ట్రేలియాఖండం బ్రిటిష్ ప్రజాపత్యంనుండి విడివడి "డొమినియన్" ప్రతిపత్తిని సంపాదించింది. ఆ శుభసంఘటన జరిగి యాభైఏళ్లు జరిగిన సందర్భాన్ని వెలిబుచ్చడానికి ఈ నెలలో ఆస్ట్రేలియా ప్రభుత్వం "స్వర్ణోత్సవాలను" జరుపుకొంటున్నది. ఆ మహోత్సవాలలో పాల్గొనడానికి భారతప్రభుత్వం తన ఆమోదాన్ని తెలియజేసింది. భారతీయుల తరఫున ప్రాతినిధ్యం వహించి ఆ ఆనందాన్ని పంచుకొనడానికి భారత ప్రభుత్వ నాళలు ఆస్ట్రేలియా వెళ్ళుతూవున్నాయి- శుభం!

గడచిన అర్ధశతాబ్దంలోనూ ప్రపంచం రెండు మహా సంగ్రామాలను చవిచూచింది. ప్రపంచంలోని అన్ని దేశాలున్నూ ఆ సంగ్రామాల సంక్షోభాలను ఏదో ఒక రూపంలో రుచిచూచాయి. కాని, ఈ అన్ని దేశాలకంటె తక్కువగా నష్టపడిన దేశాలలో ఆస్ట్రేలియాకు మొదటిస్థానం లభిస్తుంది. ఈరీత్యా, ఆస్ట్రేలియా, మిగిలిన అన్ని దేశాలకంటె శాంతిసౌభాగ్యానికి అధికంగా పెట్టి పుట్టిందనే చెప్పాలి-కాని, శాంతి పుష్కలంగా వున్నా ఆస్ట్రేలియా అభివృద్ధిచెందవలసినంత ఘనంగా పురోగమించలేదు. వ్యవసాయిక, పారిశ్రామిక రంగాలలో ఆస్ట్రేలియా అంతంతమాత్రంగానేవుంది. అపారమైన భూభాగం ఎందుకూ కొరగాకుండా, ఏ పనికీ వినియోగపడకుండా పడివున్నది. పారిశ్రామిక, వ్యవసాయిక వృత్తులలో కలసినంతగా అభివృద్ధి పొందకపోవడానికి, ఆస్ట్రేలియా ప్రభుత్వనాయకుల అలసోకతనమే గాని అన్యకారణంలేదు.

కడుపునిండినబేరం! కావలసినదానికంటె అధిక ఐశ్వర్యంవున్నది. జాగ్రత్తుందామన్నా కడుపు ధరించాలా! అందుకే ఆ అలసత్వం. ఆస్ట్రేలియా తాను తినలేదు; ఇతరులను తిననివ్వదు. 'నల్ల జాతుల' వారిని తమదేశంలో అడుగుపెట్టనివ్వరు; తెల్లజాతులవారికైనా [illegible] పౌరసత్వం ఇచ్చేదీ గాని ప్రవేశమివ్వరు.

అందుకే ఫిలిప్పయిన్ ప్రజలు తమపత్రికల్లో వున్న ఆస్ట్రేలియా ధోరణిని అసహ్యించుకుంటూ "గడ్డివాములో కుక్క"గా పోల్చుతూ విమర్శిస్తుంటారు.

ఆస్ట్రేలియాఖండమేగాదు; ఇటువంటి తత్వం గల దేశాలు అటు దక్షిణ అమెరికాలోను, దక్షిణ ఆఫ్రికాలోను వున్నాయి. తెల్లజాతి ఎక్కడ వున్నా ఈ 'తెగులు' అక్కడ స్థిరపడింది, కరతోధర...!!

### బిగిసిన పడవ, బర్మా

బ్రిటిష్ సామ్రాజ్యంనుండి విడివడిపోవడమే గాక, కామన్‌వెల్తు సంబంధాలుకూడా తెంచుకొన్నది బర్మా—మూడేండ్లనాడు రిపబ్లిక్ ప్రతిపత్తిని ప్రకటించుకొన్నది లగాయతు, బర్మా అనేక కల్లోలాలకు లోనైపోయింది. బర్మా నాయక శ్రేష్టుడు అంగ్ సాన్ హత్యగావింపబడినాడు. ఎర్రజెండా కమ్యూనిస్టులు ఒకవంక, తెల్లజెండా కమ్యూనిస్టులు ఒకవంక సుందోపసుందుల వలె యుద్ధాలకే తలపడ్డారు. ఉత్తరాన కరెన్‌లు తిరుగుబాటుచేసి బర్మా ప్రభుత్వాన్నే కూల్చివేయ నుద్యమించారు. ఇన్ని పార్టీలనడుమపడి పరిపాలన స్తంభించిపోవడమేగాక, దేశ ఆర్థికస్థితి కూడా ధ్వంసమైపోయింది.

భయంకరమైన కల్లోల పరిస్థితినుండి థాకిన్-నూ ప్రభుత్వం బైటపడటం కృతార్థవ్యవస్థ అయిపోయింది. భారీయెత్తున సంఘర్షణలు జరగకపోయినా, ఉత్తరాన అటునటు చిల్లరకయ్యాలు అప్పుడప్పుడు పొక్కకపోలేదు. అయినా, బర్మా రాజకీయవ్యవస్థ స్థిమితపడటానికి మరికొన్నేళ్ళు పట్టకతప్పదు.

అట్టి బర్మా ఈ నెలలో తృతీయ రిపబ్లిక్ దినోత్సవం జరుపుకొంటూవుండడం సంతోషకరమైన విషయం—

### మొగ్గబోలిన దిగ్గజం, ఇండియా

భారత రిపబ్లిక్ ద్వితీయ వార్షికోత్సవంకూడా ఈ నెలలోనే జరుగబోతున్నది—

బర్మావలె అంతఃకల్లోలాలు లేకపోయినా, పరకపాటుగా పొడసూపిన అంతఃకలహాలనుదాటి ఒకవిధంగా స్థిరత్వాన్ని నిలుపుకొన్నది భారత రిపబ్లిక్—స్వీయ సుస్థిరతతోపాటు అంతర్జాతీయ రాజకీయరంగంలోకూడా భారతప్రభుత్వవిధానం ప్రపంచ శాంతి సంస్థాపనకే ఆకాశజ్యోతివలె నేడు సంభావింపబడుతున్నది.

రెండు ప్రత్యర్థికూటాలుగా విభాగితమైపోయిన ప్రపంచానికి, మధ్యేమార్గంలోనిమిరి శాంతి ప్రతిపాదనలుచేయ నుద్యమిస్తున్న నెహ్రూజీ విధానం నేటికి, రేపటికికూడా ప్రపంచానికి ఒక దీపకళికలాగనె గడపబడుతున్నది. భారత రిపబ్లిక్ ప్రాయం మొగ్గబోలినదే కావచ్చు. కాని ప్రపంచ శాంతి సంస్థాపనా మహోద్యమంలో అది దిగ్గజంలాగున నేనిలిచి కృషిచేస్తున్నది. అందుకే ప్రపంచం యావత్తూ భారతభూమిపైని తన ఆకాంక్షలను కేంద్రీకరించివున్నది.

ఈ మూడు రిపబ్లికులు, ప్రాచ్యఖండ అభ్యుదయాన్ని, ప్రపంచప్రగతి నిరూపించ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నవి. విశ్వశాంతి విపంచికా గీతంలో ఆసియా ఆశావాణి మేళవిస్తున్న మధుర శృతులివి!!

### కామన్ వెల్తు మేజువాణి

బ్రిటిష్ కామన్‌వెల్తు ప్రధానమంత్రుల సమావేశం లండన్‌లో ప్రారంభమైంది—'కాశ్మీర్ సమస్యను' కూడా కాన్ఫరెన్సు అజెండాలో చేర్చితేగాని సమావేశంలో పాల్గొనను అలిగి, ఆగిపోయిన పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ కూడా

—కొరత 8 వ పేజీలో


# ఆనందదాయకమైన సంక్రాంతి సమయమున

★

మా అభిమానులకు

మా శుభాకాంక్షలందజేస్తూ, సర్వేశ్వరుడు వారికి ధన ధాన్య ఆరోగ్యములను ప్రసాదించి రక్షించుగాకయని ప్రార్థిస్తున్నాము.

★

ఎల్లప్పుడు మీ అభిరుచుల కనుగుణంగా వస్త్రముల నందించు

## భారతీమార్టు లిమిటెడ్

మద్రాసు — నెల్లూరు

## నెల్లూరు క్రొత్తహాలులో

## మంగళ

14 తేదీ రెండాటలు: సా॥ 6 గం॥కు రా॥ 10 గం॥కు

15 తేదీ నుండి మూడు ఆటలు: మ॥ 3 గం॥కు సా॥ 6 గం॥కు రా॥ 10 గం॥కు




ఆంధ్రాకు డిస్ట్రిబ్యూటర్లు:: చమ్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు—విజయవాడ.

...కంలో భావనగర్ దంపతులు; శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మ, పొణకా కనకమ్మ; శ్రీరంగరాజు లక్ష్మీబాయమ్మగారలుకలరు.

నెల్లూరు జిల్లాలో మహామహిమ గవర్నర్ భావనగర్ మహారాజా ఐదురోజుల పర్యటన జయప్రదంగా పూర్తయింది.

గవర్నర్ దాదాపు యిరవై కార్యక్రమాలకు హాజరయ్యారు. మహారాణీకూడా ఎనిమిది సంస్థలను [illegible].

గవర్నరుగారి యీ పర్యటన ఎందుకొరకు జేసినది ప్రశ్నగాని, ఆయన ఆగమన సందర్భంలో అధికార్లుచేసిన ఆర్భాటాలు గమనిస్తే మాత్రం, పూర్వపు వాసన అధికార్లలో యింకనూ నిలిచి వున్నదని చెప్పవలసివస్తుంది. ప్రజాస్వామిక రాష్ట్ర పెద్దగా ఆయన వచ్చినప్పుడు, ఆ వాతావరణాని కనుగుణంగానే ఆయన పర్యటన ఏర్పాటుచేసి వుంటే ఎంతో హుందాగావుండేది. కాని తద్విరుద్ధంగా, బ్రిటిష్ గవర్నర్ల తరహాలో జరిగేటప్పటికి ప్రజలు ఆశ్చర్యం పొందారు. కడకు కాంగ్రెసువాదులుకూడా అసంతృప్తులయ్యారు.

* * *

'స్టేట్ డ్రైవ్' అన్నారు—బాగున్నది. కాని దారిలో ప్రయివేటు వ్యక్తుల సన్మానాలు, ఫోటోలు, టీపార్టీలు ఎక్కువగాతోచాయి. మునుపు వార్‌ఫండుకు 1116 లు యిస్తే ఫోటో అని, 116 యిస్తే కరసంచాలనమని మామూల్గుండేది. మొన్న జరిగిన చలువ పందిళ్ల సన్మానాలు వీటిని జ్ఞప్తికి తెస్తున్నవి. పబ్లిక్ సంస్థలు సన్మానించివుంటే ఎంతో సంతోషించివుండేవారు.

* * *

5 తేది వుదయం, కస్తూరిదేవి విద్యాలయంలో వెల్లమాంబా గ్రంధాలయ భవనానికి శంకుస్థాపన గావించారు. కమిటీ కార్యదర్శి శ్రీ దశరథ రామిరెడ్డిగారు స్వాగతపత్రాన్ని, విద్యాలయ నివేదికను సమర్పించిరి. గవర్నరుగారు విద్యాలయ ఆదర్శాన్ని కొనియాడుతూ, సైన్సు, యితరవిద్యలతోపాటు, నిత్యజీవితావసరమైన గృహ పరిశ్రమలలోకూడా బాలికలకు శిక్షణ యివ్వవలెనని సలహాయిచ్చిరి. విద్యాలయానికి సాయపడ్డ దాతల ఔదార్యాన్ని కనకమ్మగారి కృషిని ప్రశంసించిరి. తర్వాత విద్యాలయము, హాస్టలు, హోంసైన్సు సెక్షన్, ఎగ్జిబిషన్, కళానిలయములను సందర్శించి హోంసైన్సు విద్యార్థినులచేత తయారుచేయబడ్డ లైంజ్యూస్‌ను సేవించిరి.

* * *

హరిజనబాలుర హాస్టల్‌కుపోయి, క్రొత్తగా నిర్మింపబడివున్న గదులకు ప్రారంభోత్సవంజేసిరి. పట్టయ్య వుపన్యాసంతరువాత, రెండు పేజీల స్వాగతపత్రింగూడా సమర్పించబడింది. గవర్నరుగారు వుపన్యసిస్తూ హరిజనుల నేటి దైన్యస్థితికి సవర్ణులే కారణమని, యీ విషయంలో మహాత్ముని కృషి అమోఘమైనది, పెక్కుమంది వ్యక్తులు వారి సంస్థలపట్ల తమధర్మాన్ని గుర్తించి యిప్పుడిప్పుడే కృషి చేస్తున్నారని, దానికి యీ హాస్టల్ నిదర్శనమని నుడివిరి.



# గవర్నర్‌కు ఘనస్వాగతం...

రైలునుండి దిగగానే పురప్రముఖులు, అధికార్లు గవర్నరుకు స్వాగతమొసగిరి. ఇందులో గవర్నర్‌తోపాటు కలెక్టరు జోగప్ప, జిల్లా జడ్జి బర్నోబా, భావనగర్ మహారాణీగారలుకలరు.

సిమెంటుతో రోడ్డును ప్రారంభంచేసినట్లు చక్కని అక్షరాలతో చెక్కబడింది. ఈ రమణీయ ప్రదేశానికి ఎదురుగా రోడ్డుప్రక్కన విశాలమైన పందిరి వేశారు. సభ నిండుగా జనం. రోడ్డు ప్రక్కల బారులుతీర్చి కార్యక్రమాన్ని నిరీక్షణతో వీక్షించే ప్రజాసందోహం.

హైలెవెల్ సూపరింటెండు ఇంజనీరు శ్రీ కె. విధాన వివరాలను విశదపరిచిరి. కోవూరుతాలూకాలో 90 వేల ఎకరాల మాగాణికి నీరు ప్రసాదిస్తున్నది ఈ రిజర్వాయర్ మహాతల్లి.

పి. డబ్ల్యు. డి. శాఖ ఉద్యోగులు విరాళముల మొత్తము రు 765 లను ఆస్సాం సహాయ నిధికి గవర్నర్‌గారికివద్ద సమర్పించారు.

రిజర్వాయరు కడనుండి గవర్నర్ బుచ్చి[illegible] వినతిపత్రమునందుకొన్నారు. గవర్నర్‌గారు సమాధానమిస్తూ స్థానిక సంస్థల ప్రాధాన్యతను నొక్కి పలికారు. పరిపాలనా కార్యనిర్వహణ సామర్థ్యం సంపాదించుకోటానికి స్థానిక సంస్థలే శిక్షణాలయాలని నుడివారు.

* * *

5 తేది సాయంకాలం 4-15 నుండి 5 వరకు గవర్నర్ బసలో 'యింటర్వ్యూలు' జరిగినవి. శ్రీ బంగల్లు కోదండరామరెడ్డి, శాసనసభ్యుడు అన్నారె, చిమమ్ గారలు గవర్నరును కలుసుకొనిరి. కోదండరామరెడ్డిగారు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు అవసరము, మైలాపరెక్రిము, పెన్నారు బ్రిడ్జి, జమీన్దారీల రద్దువలన కలిగిన లాభాలు, కమ్యూనిస్టు ప్రమాదం ఈ మొదలగు విషయాలనుగూర్చి ముచ్చటించినట్లు తెలుస్తున్నది.

* * *

సా॥ 5.10కి అనాథశరణాలయానికిపోగా, చంగన్న ప్రభృతులు స్వాగతమిచ్చి, శరణాలయ భవనాలను చూపిరి. గవర్నరుకు శరణాలయం తరఫున శ్రీ గుఱ్ఱం సుబ్బరామయ్యగారు స్వాగతపత్రం సమర్పిస్తూ, అర్ధశతాబ్ది చరిత్రను వివరించిరి. గవర్నరుగారు అనాథలకు సాయపడుతున్న యీ సంస్థ నిర్వాహకులను ప్రశంసిస్తూ కీర్తిశేషులు రేబాల పట్టాభిరామరెడ్డిగారి సేవకు యీ ఒక్క సంస్థేగాక, నెల్లూరంతా ఋణపడి వున్నదని, ధనాభావంచే నిరుత్సాహపడనవసరం లేదని, తన వుద్దేశంలో ధనాభావంగావున్న పట్టాభిరామరెడ్డి పారిశ్రామిక పాఠశాల భవనానికి శంకుస్థాపనగావించిరి.

శ్రీ గోపాలరెడ్డిగారు పట్టాభిరామరెడ్డిగారి చిత్రపటాన్ని బహిర్గతంజేసిరి. అనాథశరణాలయ కృషిని ప్రశంసిస్తూ రక్షణలేని మానవుల రక్షణార్థమున్న యీ సేవకంటే [illegible] లేదని గోపాలరెడ్డిగారు ప్రశంసించిరి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శరణాలయ పురోభివృద్ధిని కోరుతూ బొంబాయి గవర్నర్ మహారాజసింగ్, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి రాజమన్నార్, ప్రధాని కుమారస్వామిరాజా, కేంద్రమంత్రులు సంతానం, తిరుమలరావుగారలు సందేశములనుపంపిరి.

50 వేలరూపాయలు ఖర్చుకాగల పట్టాభిరామిరెడ్డి పారిశ్రామికపాఠశాలకు, పట్టాభిరామరెడ్డిగారి ధర్మపత్ని సుబ్బరామమ్మ 10 వేలు; రేబాల చినసుబ్బరామిరెడ్డి, వీరావారి (మద్రాసు) గారలు చెరి రెండువేలు; నెల్లూరు మిల్లు ఓనర్లు 1116; కాళంగిరాజగోపాల్ ఒక గాంధీ విగ్రహాన్ని యిచ్చుటకు వాగ్దానము చేసిరని ప్రకటించారు.

తర్వాత గవర్నరు ఆంధ్రసభకు పోయిరి.

* * *

గవర్నర్ భావనగర్ రాజాగారికి, ఆంధ్రసభ వారి స్వాగతం ప్రత్యేకంగా చెప్పుకోదగివున్నది. వారి ఏర్పాట్లు వర్ణించటానికి కవితావీధులలో


★ కొరకు 6 వ పేజీలో

# షా మైకా సందర్శనం....



షా మైకాను సందర్శించినప్పటి దృశ్యం. గవర్నరుకు ఇరుప్రక్కల ప్రొప్రయిటరు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు, గోగినేని చిన వెంకటేశ్వరరావుగారలు కలరు

# గవర్నర్ దర్శనార్థం....



గవర్నర్ దర్శనార్థం వేనవేలు ప్రజలు వీధులవెంబడి మూగారు. టౌన్‌హాలుకు వచ్చినపుడు, యమునా బిల్డింగ్స్ నాలుగు అంతస్తులూ ప్రజాసమూహంతో క్రిక్కిరిసి పోయినవి.

# తలుపూరులో శంకుస్థాపన...



శ్రీ వేలూరు సంజీవప్పనాయుడు 50 వేల వ్యయంతో తలుపూరులో నిర్మింపనున్న స్మారక హాస్పిటల్‌కు శంకుస్థాపన గావించారు. గవర్నర్‌కు ఎడమప్రక్కన సంజీవప్పనాయుడుగారు